క్లుప్తంగా

ఇన్నర్ రింగ్‌రోడ్డు పనుల్లో భాగంగా ఇళ్లు కూల్చివేత



గుంటూరు రూరల్: నగర శివారుల్లోని స్వర్ణభారతీనగర్ నుంచి ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్–3 పనులకు సంబంధించి పనులు సోమవారం ప్రారంభించారు. సుమారు 200 పేదల ఇళ్లను కూల్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. న్యాయం చేయాలని పేదలు కోరుతున్నారు. గత ప్రభుత్వంలో ఇదే కుటుంబాలకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలను కేటాయించారు. అయితే అవి కొంత దూరంలో ఉండటంతో కొందరు ఆ స్థలాలకు వెళ్లారు. మరికొందరు వెళ్లకుండా అక్కడే నివాసం ఉంటూ కూలీ నాలీ చేసుకుని జీవిస్తున్నారు. ప్రస్తుతం ఫేజ్– 3లో ఇళ్లు కోల్పోతున్న వారిలో రేకుల ఇళ్లకు నష్టపరిహారం, డాబా ఇల్లుకు తగిన నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



పట్నంబజారు: అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అగ్నిమాపకశాఖ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత అగ్నిమాపకశాఖ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం బిహార్‌లో విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ఫైర్‌ఫైటర్ ఎస్‌హెచ్ రవికాంత్‌మండల్‌కు సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జోన్ –3 ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఎంఏక్యూ జిలాని, డీఎఫ్‌వో కె. కృష్ణారెడ్డి, ఏడీఎఫ్‌వో పి. శ్రీనివాసరావు, గుంటూరు 1, 2 అధికారులు పి. శ్రీనివాసరావు, కె. కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో చలివేంద్రం ప్రారంభం

గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ ప్రారంభించారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చలివేంద్రాన్ని మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్ఫూర్తితో పొరుగువారికి సేవలందిస్తూ అందరిని సమానంగా చూస్తూ ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ బత్తుల వెంకటసతీష్‌కుమార్, మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ సెక్రటరీ నాగరాజు, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్‌లు కిరణ్మయి, గంగమ్మ పాల్గొన్నారు.

ముగిసిన శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలు

నగరంపాలెం: స్థానిక కోబాల్డుపేట ఏడో వీధిలోని శ్రీపోతురాజు సహిత శ్రీపోలేరమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద నిర్వహిస్తున్న శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలు సోమవారంతో ముగిశాయి. సుప్రభాతసేవ, పంచామృతాలతో విశేష స్నపన, అలంకార పూజ, అర్చన కార్యక్రమాలను ఆలయ అర్చకులు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిర్వాహకులు కలుకూరి బాలాజీ, దేవతోటి నాగరాజు పాల్గొన్నారు.

'హార్మోన్స్ సమస్యను నిర్లక్ష్యం చేయవద్దు

గుంటూరు మెడికల్: హార్మోన్స్ వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని ఎండ్రోకొనాలజిస్ట్ డాక్టర్ నందిపాటి వెంకట సందీప్ అన్నారు. బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ భవనంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, మానవతా స్వచ్ఛంద సేవాసంస్థల ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ సందీప్ మాట్లాడుతూ మధుమేహం, థైరాయిడ్, హార్మోన్ సమస్యలు ప్రస్తుతం ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోవడం, ఇన్సులిన్ సరిగా పనిచేయకపోవడంతో షుగర్ శాతం పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్ఓ అధ్యక్షుడు డాక్టర్ సేవాకుమార్, మేనేజర్ నిర్మలారాణి, మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డి.రమేష్, కె.సతీష్ పాల్గొన్నారు.

సందేశాత్మకంగా కనకపుష్యరాగం నాటకం

నగరంపాలెం: స్థానిక కొరిటెపాడు ఎల్‌వీఆర్ అండ్ సన్స్ క్లబ్, రీడింగ్ ఆవరణలో డాక్టర్ మురళీమోహన్ 52 ఏళ్ల కళా రంగ ప్రస్థానం, గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి, వైకే నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ నిర్వహిస్తున్న నాటకోత్సవాలు సోమవారం రెండో రోజుకి చేరాయి. వైకే నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, రామరాజు ఫౌండేషన్ చైర్మన్ రామరాజు శ్రీనివాసరావు,నాయుడు గోపిలు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. హెచ్‌వీఆర్ఎస్ ప్రసాద్ నిర్వహణలో దివంగత రాఘవ రచించగా, ఎస్.కె. మిశ్రో దర్శకత్వం వహించిన దృశ్య వేదిక (విజయవాడ) వారి కనకపుష్యరాగం నాటకం సందేశాత్మకంగా కొనసాగింది.

అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

ఘనంగా అంబేడ్కర్ జయంతి

పెదకాకాని: దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు రంగుల గోడలు కాదని, పౌరుల నైతికాభివృద్ధే నిజమైన అభివృద్ధి అని చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పెదకాకానిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని రచించి మన దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడుగా కొనియాడారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కామినేని శ్రీనివాసరావు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు తాడిబోయిన వేణుగోపాలరావు, ఫ్రాన్సిస్, దయానంద్, కె.శ్రీనివాసరెడ్డి, ఎ.రాఘవ, ఎస్.కృష్ణారెడ్డి, ఎం.మల్లికార్జునరెడ్డి, ఎస్.మురళీమోహనరెడ్డి, వేల్పుల నాగరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

పొన్నూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్ రాణితో పాటు నాయకులు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధి ఎందేటి వెంకట సుబ్బయ్య, నాయకులు గేరా సంజీవ్, షేక్. షర్మిల, మురళీకృష్ణ, మంద్రు అనిత, సుషోభిత, రాజారావు, ఆదిశేషు, నాగరాజు, వి. మూర్తిరాజు, దేవరకొండ గోపి, పి.శ్యామ్, సాయి, సునీల్ పాల్గొన్నారు.

కార్మికులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ విమర్శించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు మాకాని పాండురంగారావు, కోశాధికారి శివాజీ, సభ్యులు సురేంద్ర, వీరేంద్ర పాల్గొన్నారు.

జై భీమ్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సమాచార హక్కు కమిషనర్ పి.జొనాథన్ శామ్యూల్, అమృతలూరు తహసీల్దార్ కె.నెహ్రూ పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వేముల నిరీక్షణ, యడ్ల వందనం, చల్లాపల్లి ఆనంద్, పిఎల్. శ్రీనివాసరావు, గుమ్మడి రోశయ్య, ఎద్దు శామ్యూల్ రాజు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో...

గుంటూరు రూరల్: సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడు, భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఏటుకూరు బైపాస్‌లోని నియోజకవర్గం కార్యాలయంలో నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బలసాని మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని భారతానికి అందించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ ఆశయాలతో ముందుకు సాగి పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన నాయకుడు మన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. గుంటూరు అర్బన్ మండలం, గోరంట్ల, రెడ్డిపాలెం గ్రామాల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బలసాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెడ్డిపాలెం గ్రామంలో సోషలిస్ట్ పార్టీ నేత మోదుగుల పాపిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పెదకాకాని సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ



కోర్టు ప్రాంగణంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు



పొన్నూరులో మాట్లాడుతున్న కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ

ఆర్‌వీఆర్‌జేసీలో..

గుంటూరు రూరల్: భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహానాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నిలిచి పోతారని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ మద్దినేని తెలిపారు. సోమవారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ ఆర్.గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ కె.రవీంద్ర, ఏవో డైరెక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చేబ్రోలు మండలంలో..

చేబ్రోలు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని చేబ్రోలు ఎంపీడీఓ ఉమాదేవి అన్నారు. చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామంలో సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక దళితవాడలోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నారిశెట్టి శ్రీరామచంద్రమూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పాలడగు శ్రీనివాస్, అన్నపురెడ్డి సాంబిరెడ్డి, జూటూరి మురళి పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి

గుంటూరు ఎడ్యుకేషన్: అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదిగి, దేశాన్ని ముందుకు నడిపించాలని జీకేఆర్ హైస్కూల్ డైరెక్టర్లు జి.కొండారెడ్డి, జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జీకేఆర్ హైస్కూల్ పట్టాభిపురం, ఏటీ అగ్రహారం క్యాంపస్‌లలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, సుశీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్జీరంగా వర్సిటీలో..

గుంటూరు రూరల్: నగర శివారుల్లోని లాం ఫాం వ్యవసాయ పరిశోధన స్థానం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు, పీజీ స్టడీస్ డీన్ డాక్టర్ ఏవీ రమణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివన్నారాయణ, కమ్యూనిటీ సైన్స్ డీన్ డాక్టర్ బి.శ్రీలక్ష్మి, కంప్ట్రోలర్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ పి.రవి పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

నెహ్రూనగర్: ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాలకు సమాజంలో గుర్తింపు, అభివృద్ధికి విశేష కృషి చేశారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ముందుగా గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో విభాగాధిపతులు, కార్పొరేటర్లు, అధికారులతో అంబేడ్కర్ చిత్రపటానికి, అనంతరం లాడ్జి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని ఎక్కడ లేని విధంగా మన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయపడ్డారు.



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బలసాని కిరణ్‌కుమార్



పొన్నూరులో మాట్లాడుతున్న సమాచార కమిషనర్ శామ్యూల్ జొనాథన్



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న నాయకులు..



ఆర్‌వీఆర్‌జేసీలో నివాళులర్పిస్తున్న దృశ్యం



చేబ్రోలు ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వర్సిటీ అధికారులు



కౌన్సిల్ హాల్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

వాడవాడలా అంబేడ్కర్ జయంతి

పెదకాకాని: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పెదకాకాని గ్రామంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి, సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల పరిధిలోని నంబూరు, కొప్పురావూరు, వెనిగండ్ల, తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, తంగెళ్ళమూడి, అనుమర్లపూడి గ్రామాల్లో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. వైఎస్సార్ సీపీ, సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలోనూ, లూథర్‌గిరి కాలనీ గ్రంథాలయం ఆధ్వర్యంలోనూ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తంగెళ్లమూడిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

అకాల వర్షం.. అపార నష్టం



చేబ్రోలు మండలం వీరనాయకునిపాలెంలో నేల వాలిన మొక్కజొన్న పంట



గొడవర్రు ప్రాంతంలో మిర్చి రాసులపై కప్పిన పట్టాలు తొలగిస్తున్న రైతులు

చేబ్రోలు: మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులు రైతులకు అపార నష్టం కలిగించింది. ఒక్కసారిగా వాతవరణంలో సంభవించిన మార్పులతో రబీలో సాగు చేస్తున్న జొన్న రైతులకు, మిర్చి రైతులకు నష్టం కలిగించింది. చేబ్రోలు మండలం వీరనాయకునిపాలెంలో ఏపు మీద ఉన్న మొక్కజొన్న పంట ఈదురుగాలులకు నేల వాలింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుండవరం, గొడవర్రు గ్రామాల్లో కలాల్లో ఎండబెట్టిన మిర్చిని తడవకుండా రైతులు టార్పాలిన్ పట్టాలు కప్పి కొంత మేర రక్షణ కల్పించారు. సోమవారం వాతావరణం పొడిగా ఉండటంతో రైతులు మిర్చి రాసులపై ఉంచిన పట్టాలు తొలగించి ఆరబెట్టే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. మరి కొద్ది రోజులు వాతవరణ పరిస్థితులు అనుకూలిస్తే పంట ఇంటికి చేరుతుందని రైతులు చెబుతున్నారు.

'కళ్లం' పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం

గుంటూరు రూరల్: నగర శివారుల్లోని చౌడవరంలోని కళ్లం ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం గత 14 సంవత్సరాలుగా ఇంజినీరింగ్ విద్యనభ్యసించి ఉత్తర్ణులై సమాజంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతికి తమ కళాశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. పూర్వ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్‌బీ రెడ్డి అభినందించారు. అదే విధంగా పది మందితో కూడిన కోర్ కమిటీని పూర్వ విద్యార్థులు ఎన్నుకున్నారు. ఈ కమిటీ ద్వారా పూర్వ విద్యార్థులు కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల అభివృద్ధికి మార్గదర్శకాలు చేయనున్నట్లు కళాశాల ఉపాధికల్పన అధికారి డాక్టర్ పీఎల్ మాధవరావు తెలిపారు. కమిటీలో ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లుగా సాయికుమార్, హర్ష కుమార్, లాస్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు పి.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు

నెహ్రూనగర్: 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి లోన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ శాఖ ఈడీ దుర్గాబాయి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లాలో 990 లబ్ధిదారులకు రూ.41.33 కోట్ల ఆర్థిక సాయం లక్ష్యంగా కేటాయించడం జరిగిందన్నారు. 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల వారై రేషన్ కార్డు కలిగిన వారు అర్హులన్నారు. ఓబీఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్ ఉపాధి లోన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

- అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం
- 20వ తేదీ వరకు పట్టణంలో అవగాహన కార్యక్రమాలు



వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన అగ్నిమాపక కేంద్రం సిబ్బంది

పొన్నూరు: వేసవిలో అగ్ని ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. ప్రజల్లో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన లేకపోవడమే. ప్రధానంగా వేసవిలో మండే స్వభావం కలిగిన వస్తువులను జాగ్రత్తగా ఉంచడం, మంటలను ఆర్పే యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను ఆ శాఖ నిర్వహిస్తోంది.

విస్తృత పరిధిలో అగ్ని మాపక కేంద్రం సేవలు

పొన్నూరులోని అగ్నిమాపక కేంద్రం పరిధి విస్తృతంగా ఉన్నా సమాచారం అందుకున్న తక్షణమే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి ప్రాణాపాయం నుంచి రక్షించడంతో పాటు విలువైన ఆస్తులను కాపాడేందుకు శాయశక్తులా పని చేస్తున్నారు. కాకుమాను, అమృతలూరు, చుండూరు, పిట్టలవానిపాలెం, చెరుకుపల్లి, పొన్నూరు మండలాల్లోని అన్ని గ్రామాలకు పొన్నూరు అగ్ని మాపక కేంద్రం సేవలను అందిస్తోంది.

మూడేళ్లలో జరిగిన ప్రమాదాలు..

అగ్ని మాపక కేంద్రం పరిధిలోని 6 మండలాలలో గత మూడేళ్లగా జరిగిన అగ్ని ప్రమాదాల వివరాలు.. 2022–23 మార్చి వరకు 90 అగ్ని ప్రమాదాలు, 2023–24 మార్చి వరకు 97, 2024 నుంచి 2025 ఫిబ్రవరి వరకు 60 అగ్ని ప్రమాదాలు జరిగాయని అధికారులు చెబుతున్నారు.

వారోత్సవాల్లో ఇవీ కార్యక్రమాలు...

15న పొన్నూరులోని ఆర్టీసీ బస్టాండ్, ఐలాండ్ సెంటర్, రైల్వేస్టేషన్‌లలో ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల కరపత్రాల పంపిణీ, నమూనాల ప్రదర్శన, 16న పెట్రోల్ బంకులు, అపార్ట్‌మెంట్లలో అవగాహన, 17న పాఠశాలలు, 18న గ్యాస్ గోడౌన్లు, 19 వైద్యశాలలు, 20న అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వర్క్ షాప్ నిర్వహించనున్నారు.

వారోత్సవాలు ప్రారంభం సందర్భంగా..

అగ్నిమాపక కేంద్రంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అగ్నిమాపక అధికారి కె.ప్రసాదరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించే కరపత్రాలను ఆవిష్కరించారు. సిబ్బంది పాల్గొన్నారు.

నష్టనివారణే ధ్యేయంగా...



అధికంగా సంభవించే అగ్ని ప్రమాదాల్లో ప్రాణ, ఆస్తి నష్టాల నివారణే ధ్యేయంగా ఏటా అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నాం. ఆస్పత్రులు, ఆపార్ట్‌మెంట్లు, విద్యా సంస్థలు, షాపింగ్ మాల్స్, పరిశ్రమల్లో అగ్నిమాపక నివారణ చర్యలను పకడ్బందీగా పాటించాలి. పాటించని వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. ప్రమాదాలు సంభవిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబరు 101, అగ్నిమాపక కేంద్రం 08643–242211 నంబరును సంప్రదించాలి.

కె.ప్రసాదరావు, అగ్నిమాపక కేంద్రం అధికారి, పొన్నూరు

మస్తానయ్యకు సన్మానం



నగరంపాలెం: సామాజిక, ధార్మిక తత్పరత కలిగిన సీహెచ్ మస్తానయ్యను సత్కరించుకోవడం ఆనందదాయకమని సాహితీవేత్త ధనకుధరం సీతారామానుజాచార్యులు అన్నారు. బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలోని అన్నమయ్య కళావేదికపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళారత్న(హంస) అవార్డు స్వీకరించిన ఆలయ కమిటీ అధ్యక్షులు మస్తానయ్యకు సోమవారం సత్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామానుజాచార్యులు మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం, ప్రతిష్ఠ జరిగినప్పటి నుంచి ఉపాధ్యక్షులుగా, 2010 నుంచి అధ్యక్షులుగా కొనసాగుతున్నారని అన్నారు. అనంతరం చిమట రాఘవరావు (గొట్టిపాడు) సుందరకాండ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్థంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ప్రత్తిపాడు డివిజన్
90109 57733 (ప్రత్తిపాడు)
90109 62225 (పొన్నూరు)
Office mail : sakshigntadvt@gmail.com